


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు నంద్యాల
సోమవారం | 19 మే 2025
పేజీలు 8

## జయహో భారత్ అంటూ..అశేష జనవాహినితో

# తిరంగా యాత్ర

- జాతీయ పతాకాలతో పాల్గొన్న ప్రజలు
- త్రివిధ దళాలకు వందనం..అభివందనం


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేశ సహరిద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాలు వల్లే భారత భూ బాగంలో మనమందరం ఆనందంగా జీవిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డు నుంచి గాంధీచౌక్ వరకు నిర్వహించిన భారీ తిరంగా యాత్రలో కలెక్టర్ రాజకుమారితో పాటు ఎంపీ బైరెడ్డి శబరిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, మిగతా 2లో


జాతీయ పతాకాలతో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

**కర్నూలు,మేజర్‌న్యూస్:**చంద్రబాబు నాయుడు లాంటి గొప్ప నాయకుడు సీఎంగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు దివంగత నాయకులు, పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆపరేషన్ సింధూర్‌లో ప్రాణాలర్పించిన జవానులకు సంతాపం తెలిపారు. సమావేశంలో పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు మినీ మహానాడులో ప్రసంగించారు.ఆ తర్వాత రాష్ట్ర మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ వల్ల భవిష్యత్తులో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందబోతున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు పర్యటనలో భాగంగా సీ.క్యాంపు రైతు బజార్‌ను అభివృద్ధి చేసేందుకు మిగతా 2లో

- కార్పొరేషన్ ఎన్నికల్లో అన్నింటా గెలవాలి
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్


మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

# చంద్రబాబు సీఎం కావడం అదృష్టం


ఎన్‌టీఆర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

# తుంగభద్ర దిగువ కాలువకు గండి..!!

- జలచౌర్యానికి పాల్పడుతున్న అక్రమ నానాయి కట్టుదారులు
- సాగునీటి కై 10మంది రైతులు కలిసి ఓ జట్టుగా ఏర్పడి?
- మొత్తం రూ.7లక్షలు ఇరిగేషన్ శాఖ అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారన్న సమాచారం
- దిగువ కాలువ వెంబడి జెసిబితో పంట కాలువను తవ్విన వైనం
- ఎల్లెల్సీ కాలువ పై అడుగడుగునా విద్యుత్ మోటార్లు, పైపులైన్లు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు
- మామూళ్లు మత్తులో కింద స్థాయి ఇరిగేషన్ సిబ్బంది


కాల్వలోకి పైప్‌లైన్ వేసిన దృశ్యం

2 లో


పైప్‌లైన్లు వేయడానికి గుంతలు తీస్తున్న దృశ్యం


తుంగభద్ర దిగువ కాల్వ దృశ్యం

## చింతకుంట వద్ద పొంగిన

# కత్రవంక

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలోని చింతకుంట వద్ద కత్రవంక పొంగి పొర్లడంతో బళ్లారి, చింతకుంటకు రాకపోకలు నిలిచిపోయాయి.శనివారం హాలహర్వి, ఆలూరు,చిప్పగిరి ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వరదరావడంతోజాతీయ రహదారి 167 పై ఉన్న కత్ర వంకపై బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్న గుత్తేదారుడు ముందుగానే వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. గుత్తేదారుడు పనులు చాలారోజులుగా చేస్తున్న పనులు ముందుకు సాగడం లేదని వర్షాకాలం ముందు పనులు చేయడం వల్ల ప్రతి ఏడాది లాగే బ్రిడ్జి నిర్మాణం అలస్యం మిగతా 2లో

- చింతకుంట,బళ్లారి రాక పోకలు బంద్..
- పనులు నిలిపి పరారైన గుత్తేదారుడు..


చింతకుంట,బళ్లారి రహదారిపై పొంగుతున్న వరద

## భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు, ప్రజలకు సూచించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాగల రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, తదనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.


కలెక్టర్ పి.రంజిత్ బాషా

అలాగేఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాలలో ఉండకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. పొలాల్లో పనిచేసే మిగతా 2లో

# చంద్రబాబు సీఎం కావడం అదృష్టం

(మొదటి పేజి తరువాయి)

సీఎం చంద్రబాబు రూ.6 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అన్న క్యాంటిన్ కూడా రైతు బజార్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడే కాకుండా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రైతుబజార్లను అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడలో ఎన్నో పరిశ్రమలు రానున్నాయని, పాలనాపరమైన విధానాల కారణంగా ఒక్కొక్క అడుగు ముందుకు పడుతుందన్నారు.ఖచ్చితంగా ఓర్వకల్లుకు పరిశ్రమలు వచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ఇటీవల జరిగిన ఎస్.ఐ.పి.బి సమావేశంలో కూడా వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారన్నారు. ఇక కర్నూల్లో బి.సి భవన్ నిర్మాణానికి తన తరపున కోటి రూపాయలు అందిస్తానని ప్రకటించారు.గత ప్రభుత్వంలో చేసిన తప్పులను ఒక్కొక్కటిగా సరిచేస్తూ ఎన్డీయే ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటినుంచే ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవాలని మంత్రి చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కరించి వారి మన్ననలు పొందాలని సూచించారు. గతంలో తనకు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చేందుకు అధినేత చంద్రబాబు నాయుడు సర్వేలు చేయించారని, అయితే ప్రజల్లో తనకున్న గుర్తింపు కారణంగా సర్వేలన్నీ తనకు అనుకూలంగానే వచ్చాయన్నారు. అందుకే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం పోటీ చేసే వారు కచ్చితంగా కష్టపడాలన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 33 వార్డుల్లో విజయం సాధించాలన్నారు. తమ కూటమి ప్రభుత్వం దశాబ్దాల పాటు అధికారంలో ఉండాలన్నారు. అప్పుడే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధిలో ముందుకు వెళుతోందన్నారు. రాష్ట్ర మంత్రి టి.జి భరత్ నిత్యం ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తున్నట్లు సోమిశెట్టి తెలిపారు. ఆయన నాయకత్వంలో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలెప్పుడూ ఆయనకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ముంతాజ్, కొంకతి లక్ష్మీనారాయణ, సంజీవలక్ష్మి, జేమ్స్, రవికుమార్, కార్పొరేటర్లు పరమేష్, జకియా అక్సారీ, సుజాత, నీలోఫర్, విజయకుమారి, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసెట్టి శ్రీనివాసులు, తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షుడు అబ్బాస్, నగర మైనారిటీ అధ్యక్షుడు హమీద్, మాజీ కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర దిగువ కాలువకు గండి..!!

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**

తుంగభద్ర దిగువ కాలువపై విద్యుత్ మోటార్లు బిగించి,పైప్‌లైన్లు వేసుకుంటూ మేకడోనా గ్రామానికి చెందిన కొందరు జలచౌర్యానికి పాల్పడుతున్నారని వీరికి ఇరిగేషన్ శాఖ కింది స్థాయి అధికారులు ముడుపులు తీసుకొని సహకరిస్తు న్నారన్న విమర్శలు పెద్దకడు బూరు మండల పరిధిలో బలంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. పెద్దకడుబూరు మండల పరిధిలోని తుంగభద్ర దిగువ కాలువపై మేకడోనా గ్రామానికి 10 మందికి పైగా అక్రమ నానాయి కట్టుదారులు కలిసి తుంగభద్ర కాల్వకు గండికొట్టి అక్రమంగా జలచౌర్యానికి పాల్పడుతున్నారని పలువురు రైతుల నుండి బలంగా విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ జలచౌర్యానికి పాల్పడడానికి గత వారం రోజుల క్రితం నుంచి ఎల్లేల్సీ కాలవపై విధులు నిర్వహిస్తున్న కింది స్థాయి సిబ్బంది అయిన ఇద్దరు వర్క్ ఇన్స్పెక్టర్లు తో పాటు లస్కర్లతో దిగువకాలువ పై పైపులైన్లు వేసుకొనేందుకు కొందరు రైతులు మధ్యవర్తిత్వం వహించినట్లు సమాచారం.అయితేఅక్రమ నానా యికట్టు రైతులతో ఒకొక్క రైతుతో రూ.70వేలు చొప్పున 10 మంది రైతులు కలిపి మొత్తంరూ7.లక్షలు రూపాయలు ఇస్తేనే మా పై ఉన్న మండల ఎఇఇ. డిఇ. ఇద్దరు వర్క ఇన్స్పెక్టర్లు. లస్కర్లు కు(ఇరిగేషన్) ఇవ్వాల్సి ఉం టుందని చెప్పారని అందుకు అక్రమ నానాయి కట్టుదారులు వారితో సరే అంటూ ముగ్గురు కింది స్థాయి సిబ్బందితో ఒప్పందం కుదుర్చుకొని ఈ జలచౌర్యానికి పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.దీంతో రైతులు కింద స్థాయి సిబ్బంది( ఇరిగేషన్) హామీ మేరకు వెంటనే జెసిబితో తుంగభద్ర దిగువకు గండి కొట్టి సాగునీటి కాలువ వెంబడి ఉన్న పంట పొలాల్లో దాదాపు ఆర్థ కిలో మీటరు వరకు కాల్వలు తవ్వి అందులో సూమారుగా 10 మంది కలసి కేసిపైపులను తమతమ పంట పొలాల వర కు పైపులైన్లు వేసి ఆపై మట్టీతో పూడ్చి వేసిజల చౌర్యానికి పాల్పడుతున్నా రని అదే విధంగా తుంగభద్ర దిగువ కాలువకు సాగునీరు విడుదల అయిన తక్షణమే కాల్వలోకి పైపులు వేసినట్లు. అలాగే తుంగభద్ర దిగువ కాలువ వెంబడి సూమారుగా వందలసంఖ్యలో పైపులు వేసి వంద లాది కరెంటు మోటార్లు సాగునీటిని తోడేందుకు వారు సిద్దమైనట్లు పలువురి నుండి అందిన సమాచారం. తుంగభద్ర దిగువ కాలువ వెంబడి ఇలా అక్రమ నానాయి కట్టుదారులు ఒక వైపున కాల్వ గట్లును గండికొడుతూ. మరో వైపున కరెంటు మోటార్లు తో జలచౌర్యానికి పాల్పడుతున్నందున దిగువ కాలువకు రావాల్సిన నీటిమట్టం గణనీయంగ పడిపోయి చివరి అయకట్టు భూములకు సాగునీరందక భీడు భూములుగా మారేఅవకాశం ఉందని పలువు రు అయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లేల్సీ కాలు వకు కొందరు స్వార్థ పరులు పెద్ద ఎత్తున గండి కొట్టి అక్రమంగా జల చౌర్యానికి పాల్పడుతున్న జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం తమ తమ తమ కార్యాలయాలకు పరిమితమవుతున్నారని, ఏనాడూ కూడా ఎస్ఈ. ఇఇ. డిడిలు కలిసి తుంగభద్ర దిగువ పై పర్యటించిన దాఖలాలు లేవని కాల్వ పై అక్రమంగా పైపులు వేసి విద్యుత్ మోటార్లుతో జలచౌర్యానికి పాల్పడుతున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడమే లేదని అయకట్టు రైతులు తీవ్రంగా విమర్శి స్తున్నారు. గండిపడిన చోట వాటిని పూడ్చి వేయాలనే విధంగా చర్యలు మండల ఎఈ నుంచి వర్క ఇన్స్పెక్టర్లు, లస్కర్లుకు చేయకపో వడంతో జలచౌర్యులు విచ్చలవిడిగా జలచౌర్యానికి పాల్పడుతున్నా రని పలువురు తెల్పుతున్నారు. ఇలా జలచౌర్యానికి దొంగ తనంగా అనుమతులు ఇవ్వడంతో ఒక లస్కర్ సంవత్సరానికి రూ5నుండి 6.లక్షల వరకు సంపాదించుకుంటున్నారని రైతులు అంటున్నారు. ఇరిగేషన్ శాఖలో కింది స్థాయి సిబ్బంది అక్రమాలకు పాల్పడుతు న్న జిల్లా ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపొ వడంతో వీరి ఆగడాలు మితిమీరి పోతున్నాయని అం టున్నారు. ఇప్పటికైనా జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి జలచౌర్యానికి పాల్పడుతున్న రైతుల పై వారికి సహకరిస్తున్న ఇరిగేషన్ కింది స్థాయి అధికారుల అవినీతి పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు అయకట్టు రైతులు ఇరిగేషన్ శాఖ అధికారులను కోరుతున్నారు.

### భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసేవారు, రైతులు, పశువుల కాపరులు, గొర్రెలు కాపరులు సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు :** 18, 19 తేదీల్లో భారీ వర్షాల సూచన నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏదైనా అవసరం ఉన్నా, సమాచారం అందచేయాలన్నా కంట్రోల్ రూమ్ నెంబర్ 08518-277305 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బాధితులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యం. ఎస్ నగర్ లో ఇటీవల ఇంటి గోడ కుడి రేకుల షెడ్ పై పడి గాయపడిన వారిని ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వ ర రెడ్డి ఆదేశాలు మేరకు టీడీపీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రమాదం జరిగిన సంఘటన గురించి గాయలైన వారి గురించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బాధితులకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, నాయకులు మాచాని మహేష్, దేవేంద్ర, బందే నవాజ్, మిన్నప్ప, కేటీ వెంకటేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### జయహొ భారత్ అంటూ..

# అశేష జనవాహినితో తిరంగా యాత్ర

(మొదటి పేజి తరువాయి)



తిరంగా యాత్ర ర్యాలీలో జెండాలు చేతపట్టి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎంపీ బైరెడ్డి శబరి

ఉగ్రవాదులను అణచడానికి, మన భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలుగెత్తి చాటాయన్నారు. భిన్న త్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమని కలెక్టర్ తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారతదేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్‌కు, మన శత్రు దేశాలకు స్పష్టంగా అర్థమయ్యే లా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంటబడి తీవ్రవాదుల తలలు తీసి సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి గాంధీచౌక్ వరకు భారత్ మాతాకు జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సాహంగా సాగింది. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న సైనికులు, మాజీ సైనికులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. యుద్ధంలో అసువులు బాసిన అమర జవాన్ మురళీనాయక్‌కు పహల్గాం మృతులకు వారు సంతాపం తెలిపారు. ఈ తిరంగా ర్యాలీలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్ యువనేత ఎన్ఎండి ఫిరోజ్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబన్, సెంట్రల్ సివిల్ సప్లయ్ కమిటీ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్ అసోసియేషన్, నంద్యాల వైద్యుల సంఘంతో పాటు అన్ని స్వచ్ఛంద సంఘాలు పాల్గొన్నారు.

# చింతకుంట వద్ద పొంగిన కట్రవంక

(మొదటి పేజి తరువాయి)



అవుతుందని ఐదేళ్లుగా బ్రిడ్జి పనులు చేస్తున్నా పూర్తి కాలేదని తెలిపారు. అయితే గత ఏడాది కూడా కురిసిన భారీ వర్షాలకు కట్ర వంక పొంగి చుట్టుపక్కల పొలాలు వంకతో ఏకమైపోయాయి.చాలా మంది రైతుల పొలాలు కూడా వరదలకు కోతకు గురై నట్లు తెలిపారు.జాతీయ రహదారి అధికారులు ఇప్పటికయినా చింతకుంట వంక పై బ్రిడ్జి నిర్మించాలని ఇరు రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారు. గుత్తేదారుడు ను తొలగించి కొత్తవారికి పనులు అప్పచెప్పాలని వాహనదారులు కోరుతున్నారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-ఇంఛార్జీ తహశీల్దార్ పురుషోత్తమ్ముడు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం మండల అధికారులు సూచించారు. మండలంలో గడచిన రెండు నుండి భారీ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యలో మండల ప్రజలను అప్రమత్తం చేయాలనీ వీఆర్ఓలకు,పిఎస్ లకు సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాలో భారీ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లా అధికార యంత్రంగాం మండల అధికారులను అప్రమత్తం చేసింది. అందులో భాగంగా మండల అధికారులు ఇంచార్జి తహశీల్దార్, పురుషోత్తమ్ముడు, ఎంపీడీఓ రాణెమ్మ అటు వీఆర్ఓలకు, ఇటు పిఎస్ లకు ప్రజలను అప్రమత్తం చేయాలనీ కీలక ఆదేశాలు సూచించారు. భారీ ఉరుములు మెరుపుల వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు బహిరంగా ప్రదేశాలు, పురాతన భవనాలు, భారీ హొర్డింగ్,చెట్లకింద ఉండరాదని విద్యుత్ తీగలకు స్విచ్ బోర్డు లకు విద్యుత్ వచ్చే అవకాశం ఉంటుందని వీటికి దూరంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల అధికారులు సూచించారు.

# అక్క పెళ్లికి వచ్చి మృత్యు ఒడిలోకి వెళ్లిన తమ్ముడు..

**తమ్ముడు మృతి చెందడంతో పెళ్లింట విషాదం..**




హులేబీడు వద్ద జరిగిన ప్రమాద దృశ్యం, ప్రమాదంలో మరణించిన ఆనంద్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** తన మొదటి అక్క పెళ్లి లాగే రెండో అక్క పెళ్లిని అంగరంగ వైభవంగా చేయాలని గుంటూరులో బి టెక్ చదువుతున్నఆనంద్ సొంత గ్రామానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఆలూరు సమీపంలో హులేబీడు దగ్గర జరిగింది. ఆలూరు ఎస్సై షేక్ మహబూబ్ భాష చెప్పిన వివరాల ప్రకారం ఆస్పరి గ్రామానికి చెందిన తిప్పన్న,శకుంతలమ్మ దంపతులకు ఇద్దరు కూతుర్లు,ఒక కొడుకు. మొదటి కూతురుకు ఇది వరకే పెళ్లి చేయగా రెండవ కూతురు మహేశ్వరి పెళ్ళి వందవాగిలి గ్రామానికి చెందిన లింగప్ప యువకుడితో నిశ్చయించారు. శనివారం ఆస్పరి లో తన రెండో అక్క మహేశ్వరిని పెళ్లికూతురిని చేసుకొని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వరుడి గ్రామం వందవాగిలికి బయలు దేరారు.అందరిని పెళ్ళి వాహనంలో పంపిన ఆనంద్ తనతో పాటు స్నేహితులు తిమ్మప్ప,పూర్ణ చంద్రతో కలసి పల్సర్ బైక్ పై ఆస్పరి నుండి వందవాగిలి కి వెళుతుండగా హులేబీడు సమీపంలో ఎదురుగా వచ్చిన జైలో కారు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఆనంద్ అక్కడకక్కడే మృతి చెందగా స్నేహితులు తిమ్మప్ప కు తీవ్రగాయాలుకాగా అంబులెన్స్‌లో కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు.పూర్ణ చంద్రను ఆదోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే మృతి చెందిన ఆనంద్ స్వయాన వధువు సోదరుడు కావడంతోపెళ్లింట విషాదం నెలకొంది.పెళ్లిని కూడా వాయిదా వేశారు. ఆనంద్ స్నేహితులైన తిమ్మప్ప ది చిగిలి గ్రామం కాగా పూర్ణచంద్ర ది ప్రకాశం జిల్లా కంభం పట్టణం. ఉన్న ఒక్కగానొక్క కొడుకును వ్యవసాయం చేస్తూ బిటెక్ చదివిస్తున్న తిప్పన్న రెండో కూతురి పెళ్లి లోకొడుకు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఒక్క సారిగా ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తెల్లా రితే అక్క పెళ్లి చూడాల్సిన కొడుకు అర్థాంతరంగా మరణించడంతో కుటుంబం యొక్క రోధనలు అందరిని చలింపజేశాయి.ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తిమ్మప్ప పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతి చెందిన డ్రైవర్

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** బనగానపల్లె మండల పరిధిలోని హుసేనాపురం గ్రామ సమీపంలో బనగానపల్లెలోని బేతంచెర్లవైపు వెలుతున్న లారీ అదుపుతప్పి రోడ్డుప్రక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో బనగానపల్లెకు చెందిన లారీ డ్రైవర్ గౌతమ్ అక్కడికక్కడే మృతి చెందగా క్లీనర్ సుబ్బయ్యకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బనగానపల్లె పోలీ సులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి పంచనామ నిమిత్తం తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పట్టణంలోని చిగురుమానుపేటకు చెందిన జానీ(32) అనే యువకుడు పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై బైక్‌పై వెళ్తుండగా, అదుపుతప్పి పక్కనున్న పూలకుండిని ఢీకొనడంతో యువకుడికి తీవ్రగాయాలైయ్యాయి. తీవ్రంగా గాయపడిన యువకుడు జానీని ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందాడు.



ప్రమాదంలో మృతి చెందిన జానీ(32) (ఫైల్‌ఫోటో)

## క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**:– రిటైర్డ్ డిఎస్పీ మహబూబ్ బాషా**



క్రీడాకారులతో రిటైర్డ్ డిఎస్పీ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రీడాకారులు తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలను చేరుకోవాలని రిటైర్డ్ డిఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. ఆదివారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియం నందు జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిఎస్పీ మహబూబ్ బాషా, జిల్లా అధ్యక్షులు నాగేశ్వరబాబులు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు తమకు నచ్చిన క్రీడల్లో సాధన చేయడానికి కొంత సమయాన్ని కేటాయించాలని అప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని సూచించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నెట్ బాల్ సంఘం కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర సంఘం సిఈఓ శివరామ్, జిల్లా సంఘం సిఈఓ నాగరత్నమయ్య, సాయి కృష్ణ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సుందర్ రాజులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ఆనాడు 1996–1997 సంవత్సరంలో కలిసి పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులందరూ ఒకచోట చేరి, ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంతో ఆత్మీయంగా కలుసుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్యాపిలి పట్టణంలోని జడ్పిహెచ్ స్కూల్ నందు 1996–1997 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆనాడు వారికి విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయురాలు పద్మావతమ్మ, సామ్రాజ్యలక్ష్మిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయురాళ్లను పూర్వపు విద్యార్థులు శాలువాలు, పూలతో ఘనంగా సత్కరించారు. పూర్వపు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు రమేష్‌నాయుడు, సుంకయ్య, ఖాజాపీరా, సోమశేఖర్, సుధాకర్, చెన్నమ్మనాయుడు, సంజీవరెడ్డి, యం.రామాంజినేయులు పాల్గొన్నారు.



**అసంఘటిత కార్మికులు**

## ఈశ్రమ్ కార్డును కలిగి ఉండాలి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్రతి ఒక్క అసంఘటిత రంగ కార్మికులు కేంద్రం విడుదల చేసే వివిధ రకాల పథకాలను లబ్దిపొందాలంటే తప్పనిసరిగా ఈశ్రమ్ కార్డును కలిగి ఉండాలని ప్యాపిలి మండల సిఐటియు కార్యదర్శి ఎస్ఏ.చిన్నరహిమాన్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40లక్షలకు పైగా జనాభా ఉందని, అందులో కార్మికులు సుమారు 10లక్షల వరకు ఉంటారన్నారు. అందులో కర్నూలు, నంద్యాల జిల్లాలలో ఇప్పటి వరకు ఈశ్రమ్ కార్డు కింద 6.16లక్షల మంది రిజిస్ట్రేషన్‌లు చేయించుకున్నారన్నారు. కావున మిగిలిన ప్రతి ఒక్క అసంఘటిత కార్మికులు ఈశ్రమ్‌కార్డును పొంది, కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్నేహమంటే..ఇదేరా..!

**- స్నేహితుని కుమార్తె పెళ్లికి ఆర్థిక సాయం..- మానవత్వం చాటుకున్న మిత్ర బృందం..**
**- రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించిన వైనం..**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్నేహనీకన్న మిన్నాలోకానఏది లేదురా.. అన్నాడు ఒక సినిమా కవి. అలాంటి స్నేహం కోసం స్నేహితు డు దూరమైనా స్నేహితులు అతని కుటుంబాన్నికి తోడుగా నిలిచారు. స్నేహితుని కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించి స్నేహం గొప్పతనం చాటారు. మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామానికి చెందిన దివంగత సగినేల స్వాములు కుమార్తె స్వప్న పెళ్లికి ఆదివారం చిన్ననాటి మిత్ర బృందం తమ వంతు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. వడ్డెమాన్ గ్రామానికి చెందిన సగినేల సుబ్బన్న, గుడిసె నాగేంద్ర, పబ్బతి రమేష్ ,గాదె దాసు, సతీష్‌లు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని సి.ఎస్ .ఐ చర్చి పాస్టర్ కిరణ్ చేతుల మీదుగావారి కుటుంబానికిఅందజేశారు.పలువురువారికి అభినందనలు తెలిపారు.

## సిఎం చంద్రబాబు సభ విజయవంతం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలులో నిర్వహించిన ప్రజా వేదిక సభ విజయవంతమైందని, ఈ సభను విజయవంతం చేసినందుకు ప్రతి కార్యకర్తకు, మహిళలకు పేరుపేరున తెలుగుదేశం పార్టీ తరుపున కోడుమూరు నియోజకవర్గ 6వ క్లస్టర్ ఇంచార్జ్ రామేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అధినాయకుడు ఇచ్చిన ఆదేశానుసారం ప్రతి కార్యకర్త, నాయకుడు నడుచుకున్నారన్నారు. కార్యకర్తలకు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు అండగా ఉండాలని ఆయన తెలిపారు. కార్యకర్తలు పార్టీకి పునాది అని వారికి ప్రతి నాయకుడు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం అమలు మరియు మెగా డిఎస్‌సితో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అవతరిస్తుందన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు, నేర చరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

## కృష్ణాపురంలో మెగా వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గోస్పాడు మండలంలోని ఎం.కృష్ణాపురం గ్రామంలో శ్రీ మీనాక్షి రెటీనా అండ్ కంప్లీట్ ఐ కేర్ ఆసుపత్రి సారథ్యంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పర్యవేక్షణలో గ్రామ టీడీపీ నాయకులు దండే రవీంద్రనాథ్ రెడ్డి, దండే రంగ శంకర్ రెడ్డిలు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం మంచి కార్యక్రమమని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా కంటి సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ చేస్తారని అన్నారు. శిబిరం ఏర్పాటు చేసిన నాయకులను అభినందించారు. ఈ శిబిరంలో 60 మందికి డా.బివి క్రాంతి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ చెన్నకేశవ రెడ్డి, గోస్పాడు హుస్సేన్ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, ఓంకార్ రెడ్డి, గుండం కాంతా రెడ్డి, శంకర్ రెడ్డి, ఎరువ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు యువకునిపై దాడి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లి గ్రామంలో యువకునిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి సమయంలో తెల్లని కారులో 5 మంది వచ్చి మెట్ట వద్ద ఉన్న సయ్యద్ అబ్దుల్ ఖాదర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని అన్నారు. గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.



తీవ్రంగా గాయపడిన యువకుడు

## ఆళ్లగడ్డలో 21న శృంగేరి శ్రీ శారద పీఠాధీశ్వరుల విజయ యాత్ర

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :**


శ్రీశ్రీ విధు శేఖర భారతి తీర్థ మహాస్వామి

ఈనెల 21న శృంగేరి శ్రీ శారద పీఠాధిపతు లు శ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వాములు ఆళ్లగడ్డ గాయత్రి మాత ఆలయానికి విజయ యాత్రకు విచ్చేస్తున్నట్లు ఆళ్లగడ్డ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మాట్లాడుతూ రెండు రోజులపాటు శృంగేరి శ్రీ శారద పీఠాధిపతి గాయత్రి మాత ఆలయంలో భక్తుల కు అనుగ్రహాభాసనం చేస్తారన్నారు. అలగే శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి పూజా కార్యక్రమ ంలో పాల్గొంటారన్నారు. కావున భక్తాదులు జగద్గురువుల అనుగ్రహం పొందాలన్నారు.

## టౌన్ మోడల్ తెలుగు టీచర్‌కు డాక్టరేట్


డాక్టరేట్ పొందిన శ్రీనివాసరెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఏ శ్రీనివాసరెడ్డికి డాక్టరేట్ వరించింది. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం తిరుపతి నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయన తెలుగు వెలుగు పత్రికల్లో కథలు-పరిశీలన అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ అంశంపై ఆయనకు మార్గదర్శకులుగా విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు ఆర్ రాజేశ్వరమ్మ వ్యవహరించారు. కథల్లోని సామాజిక, మానవీయ కోణాలను శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించడంతో ఆయనకు కమిటీ డాక్టరేట్ ఇచ్చింది. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల బసప్ప, ఆవుల చక్రపాణి యాదవ్ యాదవ్‌లు హర్షం ప్రకటించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ అభినందన సభ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 1953లో సంజీవనగర్‌లో నెలకొల్పబడిన శ్రీరామకృష్ణ పాఠశాలలో 1993-94 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ అభినందన సభను ఆదివారం అశోక రెస్టారెంట్‌లో ఏర్పాటు చేశారు. ఈకార్యక్ర మానికిముఖ్య అతిథులుగా రామ కృష్ణ విద్యాలయానికి సంబంధిం


ఆత్మీయ అభినందన సభలో పూర్వ విద్యార్థులు

చిన ప్రధానోపాధ్యాయు లు శ్రీరాములు, ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, నరసింహులు, రామ్మూర్తి, శేఖర్, శివరా మయ్య, బాలసుబ్రమణ్యం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎంతో ఉత్సాహంగా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు సమాచారాన్ని తెలుసుకున్నారు. బాల భవన్ నాట్యమండలి శిక్షకుడు నరసింహులు, శిష్యులు కూచిపూడి నృత్యాలతో సింగర్ శివ కుమార్ నాయుడు పాటలతో అందరితో ఉత్సాహాన్ని నింపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్గనైజింగ్ కమిటీ కిరణ్, కిషోర్, మురళీ, సుధాకర్, జమాల్‌బాషా పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి బి.సి దంపతులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:**


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

బనగానపల్లె మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఆలూరు నాగలక్ష్మిదేవి నాగేశ్వర రెడ్డిల ప్రథమ పుత్రుడు విష్ణువర్ధన్ రెడ్డి (మంత్రి బి.సి పర్సనల్ అకౌంటెంట్) బేతంచెర్ల టి.టి.డి కళ్యాణ మండపం నందు జరుగుతున్న వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## హంద్రీ నదిపై వంతెన నిర్మించాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలం పరిన్ నగర్‌లో 29,30,31వ వార్డుల నుండి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు మధ్యన హంద్రీ నదిపై వంతెన ఏర్పాటు చేయాలని కాంత్రి యువజన సంఘం అధ్యక్షులు నాగ మద్దిలేటి, ప్రధాన కార్యదర్శిసాయిబాబా, పుల్లన్న గౌడ్‌లు కోరారు. ఈ నెల 17న కర్నూలులో పర్యటించిన సిఎం చంద్రబాబునాయుడుకు కాంత్రి యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 44లో రోడ్డు ప్రయాణం ప్రమాదకరంగా మారిందని కావున హంద్రీనదిపై వంతెన నిర్మిస్తే ప్రజలు ప్రమాదాల బారిన పడకుండ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సాలు, బాస్కర్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

**:- కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా**
**:- ఎంపి బస్తిపాటి నాగరాజు**


ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. ఆదివారం నగరంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్‌లో నిర్వహించిన కోడుమూరు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి నాగరాజు మాట్లాడుతూ కార్యకర్తల కృషితోనే కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతిఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, కెడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

**ఏపిఎస్ఎస్‌డిసిఎల్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** వెంకటనాయునిపల్లె గ్రామ ప్రజలు వారి కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటనాయునిపల్లె గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ హనుమసమేత ధ్వజ, నవగ్రహదేవతా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఏపిఎస్ఎస్‌డిసిఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరైయ్యారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు, సత్యంరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


డాక్టర్లు సుంకన్న, యశోదలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మన్నె సుబ్బారెడ్డి

**యశోద హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మన్నె సుబ్బారెడ్డి :** ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.సుంకన్న, డాక్టర్ ఎం.యశోదల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన యశోద హాస్పిటల్ ప్రారంభోత్స వానికి ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హజరై డాక్టర్ సుంకన్న, డాక్టర్ యశోదలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టణంలో విద్యుత్ లైన్లను పరిశీలించిన మంత్రి బి.సి



విద్యుత్ లైన్లను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:**

బనగానపల్లె పట్టణంలోని 1వ వార్డులో విద్యుత్ లైన్లను రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి జనార్దన్ రెడ్డి పరిశీలించారు. అక్కడ నిర్వహణ లేకుండా అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ లైన్ల ద్వార ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థిలు ఉన్నాయని అధికారులపై మండిపడ్డారు. ఈ విద్యుత్ లైన్లు అస్తవ్యస్తంగా కాకుండా ఒక క్రమ పద్దతిలో ఉండేలా సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ పోల్‌ను పరిశీలించారు.

# ఆడబిడ్డలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆడబిడ్డలను మోసం చేసిందని వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణిరెడ్డి, వైసిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి భారతిలు అన్నారు. ఆదివారం నగరంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద వైసిపి మహిళా నాయకురాళ్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆడబిడ్డ నిధి ఇస్తామని చెప్పి చేతులెత్తేసిం దన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తు న్నా ఇంతవరకు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయకుండ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షు రాలు మంగమ్మ, 43వ వార్డు కార్పొరేటర్ మునెమ్మ, అంగన్‌వాడి అధ్యక్షురాలు రాధికమ్మ తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేస్తున్న వైసిపి మహిళా నాయకురాళ్లు

# ఆవోపా మహిళా విభాగ ప్రమాణ స్వీకార మహోత్సవం

**ఆదోని, మేజర్ న్యూస్ :**

ఆదోని పట్టణ ఆవోపా ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్, అవోపా మహిళా విభాగం వారి యొక్క ప్రమాణ స్వీకారం స్థానిక మెట్రో ఫంంక్షన్ హాల్ నందులో ముఖ్యఅతిథులుగా హాజరైన ఏపి ఆవోపా సెక్రటరీ సుబ్బారావు కన్వీనర్ ప్రతాప్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, ఆఫీసర్లుగా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆదోని పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఆదోని పట్టణ ఆవోపా నూతన అధ్యక్షులుగా వంకదారు శ్రీనాథ్ గుప్తా, కార్యదర్శిగా రఘు, కోశాధికారిగా వెంకటేశ్వర్లు, 15మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆదోని ఆవోపా మహిళ విభాగం నూతన అధ్యక్షులుగా వంకదారు మమతా, 13మంది మహిళలు కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన జడ్‌పిహెచ్ హైస్కూల్‌లో 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ప్రభావితి, సావిత్రి, క్రిష్ణారెడ్డి, శశిపాణి శర్మ, పద్మావతిలకు శాలువా, పూలమాలతో సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరికొకరు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాఫర్, సత్యసాయి, మద్దిలేటి, రాజన్న, వెంకటేశ్వర్లు, లోకేష్, నాగరాజు, రవి రాముడు, శ్రీనివాసులు, చాకలి శీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

# నేటి నుండి పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నేటి (సోమవారం) నుండి 27వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 69పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి సప్లి మెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 17,129మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో రెగ్యులర్ విధానంలో 10,865మంది, ప్రైవేటుగా 5532మంది, ఓపెన్ స్కూల్ విద్యార్థులు 736మంది ఉన్నారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు డిఈఓ వివరించారు. 69మంది చీఫ్ సూపరిం టెండెంట్లుడిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పరీక్షలకు సంబంధించి 3ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండ పరీక్షలకు సిద్ధం చేశామన్నారు.


డిఈఓ శామ్యూల్ పాల్

# చినుకు పడితే చిన్న చెరువే


పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చిన్న వర్షానికే వర్షపు నీరు నిలిచిపోతుంది. దీంతో చిన్న చెరువు లాగా కనిపిస్తున్నది. ప్రధాన రహదారి కంటే ఎత్తు తక్కువగా ఉండటం వల్ల వర్షపు నీరు పాఠశాల ఆవరణలోకి చేరుతున్నది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల భారీగా నీరు వచ్చి చేరింది. ఈ కారణంగా పాఠశాలలో ఉన్న సమయంలోనూ ఇలా జరుగడం వల్ల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వేసవి సెలవులు ఉన్నందు వల్ల ఈ సమయంలో ఆవరణలోకి ఇసుక తెప్పించి నింపితే నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉండదు. ఈ నీరు ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉండటం వల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులతో పాటు చుట్టు పక్కల బిసి కాలనీవాసులు అందరికి మురుగునీటి దుర్గంధం, దోమలకు నిలయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండల అధికారులు ఈ సమస్యపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరం లోని చిన్న మార్కెట్ దగ్గర హజరత్ సయ్యద్ షా ఖాలిఖ్ లింగ జగద్గురు దర్గా ఉరుసు సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉరుసు మహోత్సవానికి విచ్చేసిన ఎస్‌వి మోహన్‌రెడ్డికి దర్గా నిర్వా హకులు, నాయకులు ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కర్నూలు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పత్తా బాష, నాయకులు అక్బర్, మెహ్ఫూజ్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎస్‌వి మోహన్‌రెడ్డి

# హెూరాహెూరీగా బండలాగుడు పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


ప్రత్యేక ఫాతేహాలు చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణ శివారులోని ప్రముఖ ప్రసిద్ధ శ్రీశ్రీ హజరత్ కట్టమీది దస్తగిరి స్వామీ ఉరుసు మహెూత్స వం సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలు ఆదివారం హెూరాహెూరీగాప్రారంభమయ్యాయి. ఈపోటీలను ఆళ్ళగడ్డ శాసన సభ్యులు భూమా అఖిల ప్రియ అనంతరం బండలాగు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు టిడిపి నాయకులు,కమిటీ సభ్యులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె దస్తగిరి స్వామీకి ప్రత్యేక పాతే: హాలు చేసా రు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన 12 జతల వృషభాలు ఈ పోటీలలో పాల్గొన్నా యన్నారు. పోటీలఅనంతరం విజేతలకు బహుమతులను అందజేసారు. టిడిపి నాయకులు రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష,కొలి మి హుసేన్‌వలి,కొలిమి షరీఫ్,ఆలంసాగారి మౌళాలి, హనీఫ్,ఖలీల్ సల్లా నాగరాజు,గుత్తి నరసింహులు,లక్ష్మినారాయణ గౌడ్, టైలర్‌ఖా ధర్, రాజేంద్ర,హుసేన్‌పీరా,అస్రఫ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బండ లాగుడు పోటీల్లో మొదటి ప్రైజ్ జిగ్గి గారి కొలిమి షరీఫ్ 40 వేల రూపాయలను రెండవ బహుమతి, 30 వేల రూపాయలను మూడవ బహుమతి నాలుగో బహుమతి 8 బహుమ తులను గెలు పొందిన వృషభరాజ ముల యజమానులకు అందజేశారు. ఉర్సు కార్యక్రమంలో అన్నదానమును శెట్టివీడు గ్రామానికి చెందిన చిన్న బికారి మరి కొంతమంది అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## 26న ఆళ్లగడ్డ కు రానున్న శ్రీశ్రీశ్రీ హంపి విద్యారణ్య పీఠాధిపతులు


హంపి పీఠాధిపతులు

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :**

ఆళ్లగడ్డ మండలంలోని చిన్న కందుకూరు సమీపంలో ఉన్న శ్రీ సోముల కాలభైరవ స్వామి, శ్రీ కాళికామాత సమేత చతుర్వేద స్వాహాకార సహిత పుష్కర మహా కుంభాభిషేక మహెూత్సవానికి శ్రీశ్రీ శ్రీ హంపి విద్యారణ్య పీఠాధిపతి విచ్చేస్తున్నట్లు భైరవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26 నుండి 28 వరకు జరగనున్న ఆలయ జీర్ణోద్ధారణ మహా కుంభాభిషేకానికి హంపి పీఠాధిపతి విచ్చేస్తున్నారన్నారు.

## టిడిపి నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చాగలమర్రి పట్టణ టిడిపి నాయ కులు,4వ ఎంపీటీసీ ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజును ఆదివారం ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరామర్శించారు. రోడ్డు ప్రమాదం లో గాయపడి కడపలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడన్న సమా చారం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగ రాజుఇంటికి చేరుకుని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌భాష,కొలిమి హుసేన్‌వలి,కొలిమి షరీఫ్,ఆలంసాగారి మౌళాలి,హనీఫ్,ఖలీల్ సల్లా నాగరాజు,గుత్తి నరసింహులు, లక్ష్మి నారాయణగౌడ్,జెట్టి సుధాకర్,సురేష్,సాయి,బాలుడు,టైలర్‌ఖాధర్, రాజేంధ్ర,హుసేన్‌పీరా, అస్రఫ్,గఫార్,తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

# క్రమశిక్షణకు పునాది శారదా విద్యాపీఠం

**– జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణకు పునాది శారదా విద్యాపీఠం అని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా పేర్కొన్నారు. నంద్యాల ఫరూక్ నగర్‌లోని శ్రీ శారదా విద్యాపీఠం 2024-25 పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా ఉత్తమ ఫలితాలు సాధించిన 13 మంది విద్యార్థులకు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం, వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా సహకారంతో ప్రోత్సాహంగా మెమెంటోలు అందజేశారు. ఇందుకు కృషి చేసిన ఆచార్యులు, మాతాజీలకు అభినందించి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్ గుప్తా మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రమశిక్షణ, పెద్దలు, గురువుల పట్ల గౌరవం పెంపొందించడం శారదా విద్యాపీఠంలో నేర్చుకోవచ్చని అన్నారు. ఇక్కడ విద్యను అభ్యసించిన వారు ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరు పేద విద్యార్థుల కోసం సహకారం అందించాలని కోరారు. అనంతరం శారదా విద్యాపీఠం ప్రబంధకా రిణి సభ్యురాలు వసుంధరాదేవిని ఘనంగా సన్మానించారు. పాఠశాలకు తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని శ్యామ్‌సుందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాద్యులు, ప్రముఖ వైద్యులు గెలివి సహదేవుడు, ప్రధానోపాధ్యా యులు వెంకటకృష్ణయ్య, సభ్యులు మూటాల నాగరాజు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మల్లిపెద్ది నాగరాజు, బొగ్గరపు జనార్ధన్, కశెట్టి చంద్రశేఖర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, వాసవి జాగృతి క్లబ్ డిప్యూటి గవర్నర్ బొగ్గరపు పుష్పలత, పోలా అనీల్, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.


మెమెంటో అందజేస్తున్న దృశ్యం

## పిజిఆర్‌ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

**-ఇంఛార్జీ తహాశీల్దార్ పురుషోత్తమ్ముడు.**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**


ఇంఛార్జీ తహాశీల్దార్ పురుషోత్తమ్ముడు

ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ప్రమాణాలతో నిర్వహించాలని ప్రభుత్వ అధికారుల ఆదేశాల నేపథ్యంలో మండల అధికారులు ప్రతి సోమవారం పరిష్కార వేదిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు.

# అంతర్జాతీయం

రౌండప్ 2024

- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు 31 ఏళ్ల తర్వాత పూజలు పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్‌కు లోక్‌సభ మూజవాణి ఓటుతో ఆమోదించింది
- ఎన్సీపీ అధినేత శరద్ పవార్ పార్టీ పేరు మారింది. ఇక నుంచి తమ పార్టీ పేరును 'ఎన్సీపీ- శరద్‌చంద్ర పవార్'గా మారుస్తున్నట్లు ఆయన తెలిపారు.
- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తుశాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షల్లో అక్రమాలను అరికట్టేందుకు రూపొందించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు -2024ను లోక్‌సభ ఆమోదించింది. పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు, కోటి రూపాయల దాకా జరిమానా విధిస్తారు.
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు)స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది.
- ప్రధాని నరేంద్ర మోదీ కొత్తగా ఉచిత విద్యుత్ పథకం పీఎం సూర్య ఘర్ : బిజ్లీ ముఫ్త్ యోజన పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా ప్రజలకు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తారు.
- భారత్‌కు చెందిన యూపీఐ ఆధారిత చెల్లింపులు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభం అయ్యాయి.
- దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రిగా ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నిలిచారు.
- మధ్యప్రదేశ్ తులసీపీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త రామభద్రాచార్య, ప్రముఖ ఉర్దూ కవి, హిందీ సినీ గేయ రచయిత గుల్జార్‌లను జ్ఞానపీఠ్ పురస్కారం వరించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శ్రీహరి కోట నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. మూడో తరం వాతావరణ శాటిలైట్ 'ఇన్‌శాట్-3డీఎస్'ను భూకక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. 'నాటీ బాయ్' అని శాస్త్రవేత్తలు ముద్దుగా పిలిచే 2,274 కిలోల బరువు గల ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది.వాతావరణ పరిశీలనను మెరుగు పరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాల్ని పర్యవేక్షించడానికి ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు.
- అధిక రెజల్యూషన్ గల ఫొటోలు తీసే ఇస్రో రెండో తరంలోని మొదటి ఉపగ్రహమైన కార్టోశాట్-2ను విజయవంతంగా భూ వాతావరణంలోకి తీసుకొచ్చినట్టు ఆ సంస్థ వెల్లడించింది



- రేడియో ప్రెజెంటర్ సయానీ ముంబైలో కన్నుమూశారు. అమీన్ సయానీ 50 వేలకు పైగా రేడియో కార్యక్రమాలు నిర్వహించి రేడియో మ్యాస్ట్రోగా పేరు తెచ్చుకున్నారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహారాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లుల్లో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి' ని ఎంచుకున్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ చీల్చారు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారిం చింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ఆదిత్య-ఎల్1 ఉపగ్రహంలోని 'ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య (పాపా)' పేలోడ్ విజయవంతంగా పనిచేస్తున్నదని ఇస్రో తెలిపింది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు.
- గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 275 కస్టడీ రేప్ కేసులు నమోదయ్యాయి. జైలులో మహిళా ఖైదీలపై అత్యాచార కేసులకు సంబంధించి ఉత్తరప్రదేశ్ , మధ్యప్రదేశ్ తొలి రెండు స్థానాలలో ఉన్నాయి.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో త్వరలో చేపట్టనున్న గగన్‌యాన్ యాత్ర ద్వారా అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లాను ప్రధాని నరేంద్రమోదీ దేశానికి పరిచయం చేశారు.
- జాతీయ పౌరుల రిజిస్టర్(ఎన్ఆర్‌సీ)ని తమ రాష్ట్రంలో అమలు చేయాలని మణిపూర్ శాసన సభ మరోసారి తీర్మానం చేసింది.
- కోల్‌కతాకు చెందిన భరతనాట్య, కూచిపూడి నృత్య కళాకారుడు అమర్‌నాథ్ ఘోష్‌ను అమెరికాలో దుండగులు కాల్చిచంపారు.
- ఖనిజాల హక్కులపై పన్ను విధించే అధికారాన్ని భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని, ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఇచ్చిందని సుప్రీంకోర్టు పేర్కొంది.
- దేశంలో చిరుతల సంఖ్య(అంచనా) పెరిగింది. 2018లో దేశ వ్యాప్తంగా 12,852 చిరుతలుండగా 2022 నాటి ఆ సంఖ్య 13,874కు చేరుకున్నది.
- దేశంలో 2029 నుంచి లోక్‌సభతోపాటే అన్ని రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సిఫారసు చేసింది.
- ఒక అపరిచిత మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపుల కిందకే వస్తుందని, చట్ట ప్రకారం నిందితుడు శిక్షార్హుడేనని కలకత్తా హైకోర్టు స్పష్టంచేసింది.
- ప్రసిద్ధ గాయకుడు, భగవద్గీత గాన, ప్రవచన, ప్రచారకర్త, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎల్‌వీ గంగాధరశాస్త్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది.
- ప్రసిద్ధ కూచిపూడి కళాకారులు రాజారెడ్డి, రాధారెడ్డిలను అకాడమీ రత్నాలుగా సంగీత నాటక అకాడమీ ఎంపిక చేసింది.
- ప్రముఖ కర్ణాటక సంగీత కళాకారిణి శ్వేతాప్రసాద్ 2022-23 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్‌కు ఎంపికయ్యారు.
- బీఎస్ఎఫ్ దళంలో తొలి మహిళా స్నైపర్‌గా సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమారి గుర్తింపు పొందారు.
- దేశంలోనే మొట్టమొదటి నదీ గర్భ మెట్రో మార్గాన్ని ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రారంభించారు. హౌరా మెట్రో స్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్. ఇది భూ ఉపరితలానికి 32 మీటర్ల లోతులో ఉంటుంది.
- దేశంలో ప్రభుత్వ సారథ్యంలోని తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం సీస్పేస్ (CSpace)ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు.
- కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత చాట్‌జీపీటీకి పోటీగా దేశీయంగా అభివృద్ధి చేసిన భారత్‌జీపీటీ 'హనుమాన్' త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ లాంగ్వేజ్ మోడల్ తెలుగు, హిందీ, తమిళం సహా 11 దేశీయ భాషల్లో సేవలందిస్తుంది.
- దేశంలోనే మొదటి జెనరేటివ్ ఏఐ టీచర్‌ను కేరళలోని ఓ స్కూల్ తమ విద్యార్థుల కోసం తీసుకొచ్చింది. తిరువనంతపురం కేటీసీటీ ఉన్నత పాఠశాలలో హ్యూమనాయిడ్ ఏఐ టీచర్ 'ఐరిస్'ను ఆవిష్కరించారు. రోబోటిక్స్, జెనరేటివ్ టెక్నాలజీని ఉపయోగించి 'మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.
- వ్యూహాత్మక నౌకా స్థావరమైన ఐఎన్ జటాయును లక్షద్వీప్ దీవుల్లోని మినీకాయ్ ద్వీపంలో భారత ప్రభుత్వం ప్రారంభించింది.
- సమాజ సేవకురాలు, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభ ఎంపీగా రాష్ట్రపతి ముర్ము శుక్రవారం నామినేట్ చేశారు.ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి
- కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు.
- సముద్రంపై సైనిక గస్తీలో అత్యంత కీలకమైన మానవ రహిత వాహనం 'హీవ్' (అధిక సామర్థ్య స్వయం ప్రతిపత్తి జలాంతర్గ వాహనం) పరీక్షలు విజయవంతమయ్యాయని డీఆర్‌డీవో వెల్లడించింది. కొచ్చిలోని కొచిన్ షిప్‌యార్డ్ వద్ద నిర్వహించిన మొదటి 'ఉపరితల రన్‌'లో 'హీవ్' అన్ని రకాల లక్ష్యాల్ని పూర్తి చేసిందని డీఆర్‌డీవో తెలిపింది.
- మిజోరాం అసెంబ్లీకి తొలిసారిగా ఓ మహిళ స్పీకర్‌గా ఎంపికయ్యారు. జోరమ్ పీపుల్స్ మూవ్ మెంట్ నాయకురాలు, ఎమ్మెల్యే బారిల్ వన్నెహ సాంగిని మార్చి 7న జరిగిన అసెంబ్లీ సెషన్‌లో స్పీకర్‌గా ఎంపికయ్యారు.
- ద్వారకా ఎక్స్ ప్రెస్ 8 లైన్ల రహదారిను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది దేశంలోనే తొలి ఎలివేటెడ్ రోడ్. 8 లైన్ల రహదారితో దేశ రాజధాని ఢిల్లీ-గురుగ్రామ్ వద్ద రద్దీ తగ్గనుంది
- కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ , జ్ఞానేశ్ కుమార్ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టారు.
- జమిలి ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రిపోర్టును రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు. మొదటగా లోక్‌సభ, అసెంబ్లీ లకు ఒకేసారి ఎన్నికలు నిర్వ హించాలి, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహి చాలి. ఒకవేళ హంగ్ ఏర్పడితే అప్పుడు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి.




- రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రచురించిన 'జస్ట్ ఏ మెర్సినరీ : నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్' పుస్తకంలో ఐఏఎస్ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు.
- కేరళలోని ఆలయాల్లో దేవతామూర్తులకు సమర్పించే నైవేద్యంతో పాటు భక్తులకు ఇచ్చే ప్రసాదంలో అరలి పుష్పాలను నిషేధించారు. అరలి పువ్వుల్లో విష పూరితమైన లక్షణాలున్నాయన్న ఆందోళన నేపథ్యంలో వాటిని నిషేధించారు. అరలి ని ఎక్కువగా అలంకరణ కోసం సాగు చేస్తున్నారు. అత్యంత విషపూరితమైన ఈ మొక్క, ఆకులు, కాండం, పువ్వులు సహా అన్ని భాగాలు తీవ్రమైన విష ప్రభావం కలిగించే శక్తివంతమైన కార్డియాక్ గ్లైకోసైడ్‌ను కలిగి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.
- 'కరీనా కపూర్ ఖాన్స్ ప్రెగ్నెన్సీ బైబిల్' అనే పుస్తకం రాసిన బాలీవుడ్ నటి కరీనా కపూర్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.
- భారత ఫుట్‌బాల్ జట్టు దిగ్గజం సునీల్ ఛెత్రి కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.
- జమ్ము కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ 2019లో కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ 2023 డిసెంబరు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.
- ప్రపంచవ్యాపంగా ఆరోగ్యవంతమైన మానవుల ఆయుః ప్రమాణాన్ని కొవిడ్-19 మహమ్మారి తగ్గించినట్లు డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. ఆయుర్దాయాన్ని పెంచేందుకు పదేళ్లలో సాధించిన ప్రగతిని కేవలం రెండేళ్లలో ఈ మహమ్మారి తుడిచి పెట్టేసింది.
- హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ, కొవిడ్ వ్యాక్సిన్ కొవాగ్జిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లాకు జాన్స్ హాప్‌కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారం 'డీన్స్ మెడల్' లభించింది.
- భారత్‌కు చెందిన 16 ఏండ్ల కామ్యా కార్తికేయన్ ఎవరెస్ట్ అధిరోహించి ఆ ఘనత సాధించిన అతిపిన్న వయస్కురాలైన భారతీయురాలిగా రికార్డులకెక్కింది.
- స్క్రిప్స్ స్పెల్లింగ్ బీ పోటీలో భారతీయ సంతతి విద్యార్థి బృహత సోమా విజేతగా నిలిచాడు.
- చెన్నైకు చెందిన స్టార్టప్ సంస్థ అగ్నికుల్ కాస్మోస్ 'అగ్నిబాణ్' రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈసబ్ ఆర్బిటల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్‌లో ప్రపంచంలోనే మొదటిసారిగా 3డీ ప్రింటెడ్ సెమీ-క్రయోజెనిక్ ఇంజిన్‌ను వినియోగించారు.
- గగనతలం నుంచి భూతలంపై లక్ష్యాల్ని ఛేదించగల రుద్ర క్షిపణి ప్రయోగాన్ని భారత్ విజయవంతంగా నిర్వహించింది.
- కేంద్రం పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును ప్రారంభించింది.
- భారతీయ ఆర్మీ ఆఫీసర్ రాధికా సేన్‌కు కాంగోలో యూఎన్ పీస్‌కీపింగ్ మెషీన్‌లో పనిచేసినందుకు ప్రతిష్టాత్మక మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డును ప్రదానం చేయనున్నారు.
- సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో అధికార సిక్కిం క్రాంతికారి మోర్చా(ఎస్‌కేఎం) 32స్థానాలకు గానూ 31 స్థానాలు కైవసం చేసుకోవటంతో ప్రస్తుత సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ మరోసారి అధికారం చేపట్టనున్నారు.
- అరుణాచల్‌ప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అధికార బీజేపీ 60 నియోజకవర్గాలకుగానూ 46 స్థానాల్లో విజయం సాధించింది
- లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో అధికార బీజేపీ కూటమి 292సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించాయి.
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానంలో ప్రధాని నరేంద్రమోదీ వరుసగా మూడోసారి విజయం సాధించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్ర మంత్రులున్నారు. వీరిలో ఏడుగురు మహిళలున్నారు.
- కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం పేదల కోసం 3 కోట్ల ఇళ్లను నిర్మిస్తారు. ప్రధాని మోదీ నివా సంలో జరిగిన తొలి కేబినెట్ సమావే శంలో ఈ మేరకు తొలి నిర్ణయం తీసుకున్నది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణాల్లో మరో మూడు కోట్ల గృహాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని మంత్రివర్గం ఆమోదించింది. బీజేపీ ప్రభుత్వం 2015-16 నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద అర్హులైన గ్రామీణ, పట్టణ ప్రజలకు గృహాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తోంది. గత పదేళ్లలో ఈ పథకం కింద పేద కుటుంబాల కోసం 4.21 కోట్ల గృహాలను నిర్మించారు.




- సిక్కిం ముఖ్యమంత్రిగా 'సిక్కిం క్రాంతికారి మోర్చా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణస్వీకారం చేశారు.




- డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సిరీస్ ది ట్రయల్ నటి నూర్ మాళవికా దాస్ (32) ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- ఒడిశా తొలి ముస్లిం మహిళా ఎమ్మెల్యేగా సోఫియా ఫిర్దౌస్(32) చరిత్ర సృష్టించారు.
- సబ్-లెఫ్టినెంట్ అనామిక బీ రాజీవ్ ప్రతిష్ఠాత్మక 'గోల్డెన్ వింగ్స్'ను అందుకున్న భారత నౌకాదళంలో మెదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గా చరిత్ర సృష్టించారు.
- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) నేతగా సోనియా గాంధీ తిరిగి ఎన్నికయ్యారు.
- లోక్‌సభకు ఎన్నికైన 543 మంది ఎంపీల్లో సుమారు 46 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.
- ప్రపంచంలోని టాప్-150 యూనివర్సిటీల్లో ఐఐటీ బాంబే, ఐఐటీ ఢిల్లీ స్థానం సంపాదించుకున్నాయి.
- 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో నోటా(నన్ ఆఫ్ ది ఎబౌ)కు 63,72,220 ఓట్లు పోలైనాయి.
- ఒడిశాలో దాదాపు 24 ఏళ్ల పాటు అధికారం చెలాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి బిజూ జనతాదళ్(బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్ అధికారం కోల్పోయారు.
- భారత సైన్యం ఆయుధ, రక్షణ వ్యవస్థ స్వావలంభనలో భాగంగా దేశీయంగా తొలిసారిగా అభివృద్ధి చేసిన సూసైడ్(ఆత్మాహుతి) డ్రోన్ 'నాగాస్త్ర-1' ఆర్మీ చేతికి అందింది. నాగాస్త్ర-1ను మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని సోలార్ ఇండస్ట్రీస్ కంపెనీ అభివృద్ధి చేసింది.'నాగాస్త్ర-1' బరువు బరువు- 9 కిలోలు, 1 కిలో పేలుడు పదార్థాలు మోసుకెళ్లే సామర్థ్యంగల దీని పరిధి- 15-30 కిలోమీటర్లు.
- ఒడిశా తొలి బీజేపీ సీఎంగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణ స్వీకారం చేశారు.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు.
- తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- సిక్కిం ముఖ్యమంత్రిగా 'సిక్కిం క్రాంతికారి మోర్చా (SKM)అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణస్వీకారం చేశారు.
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరుగుతాయి.
- అరుణాచల్ ప్రదేశ్ సీఎంగా వరుసగా మూడోసారి బీజేపీ నాయకుడు పెమా ఖండూ ప్రమాణస్వీకారం చేశారు.
- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ పేరు జ్యోతిర్మఠ్‌గా మార్చారు.
- జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ ను మూడవసారి నియమించారు.
- ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసిన లింగ వ్యత్యాస సూచీలో భారత్ 129వ స్థానంలో నిలిచింది.
- పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద వ్యవస్థగా ఎదిగింది, సోలార్ విద్యుత్ సామర్థ్యంలో నాలుగో స్థానంలో ఉంది.
- పునర్వినియోగ వాహక నౌక పుష్పక్ ల్యాండింగ్ ఎక్స్‌పరిమెంట్‌లో ఇస్రో మూడోసారి విజయన్ని సాధించింది. పుష్పక్ పూర్తిగా పునర్వినియోగ పరచదగిన సింగిల్ స్టేజ్-టు-ఆర్బిట్ వాహనం. కర్ణాటకలోని చిత్రదుర్గ ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఈ ట్రయల్ ప్రయోగాన్ని నిర్వహించారు. దాదాపు 320 కిలో మీటర్ల వేగంతో నేల మీదకు దిగిన పుష్పక్ సొంతంగా రన్‌వే పై ల్యాండ్ అయింది.
- అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన ఆలయ ప్రధాన పూజారి పండిట్ లక్ష్మీ కాంత్ దీక్షిత్ (86) కన్ను మూశారు.
- లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌ను నియమించారు.
- ప్రపంచంలోనే ఎత్తైన చీనాబ్ రైల్వే బ్రిడ్జ్‌పై సంగల్‌దాన్ నుంచి రియాసి మధ్య ఓ ప్యాసింజెర్ రైలును నడి ట్రయల్ రన్ నిర్వహించారు.
- కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా సృష్టించిన అందగత్తెల కోసం ప్రపంచంలోనే తొలిసారి నిర్వహించిన 'ఫ్యాన్‌వ్యూలో భారత ఏఐ అందగత్తె జారా శతావరి మిస్ ఏఐ టాప్-10లో నిలిచింది.
- 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన రోజును ఇకపై ఏటా 'రాజ్యాంగ హత్యా దినం'గా పాటించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు.
- 2060 నాటికి భారతదేశ జనాభా సుమారు 170 కోట్లు అవుతుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది.
- నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశంలో 1.71 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు
- బ్రిటన్ పార్లమెంట్ కు లీసెస్టర్ ఈస్ట్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందిన భారతీయ సంతతికి చెందిన శివానీ రాజా భగవద్గీతపై ప్రమాణం చేశారు.
- రామేశ్వరం నుంచి శ్రీలంక లోని మన్నార్ దీవిని కలుపుతూ సముద్రంలో ఉన్న 'రామ సేతు' వంతెనకు సంబంధించి పూర్తి మ్యాప్‌ను 'ఇస్రో' సైంటిస్టులు ఆవిష్కరించారు.
- హ్యారీపోటర్ ఫాంటసీ కథల్లోని 'సలాజర్ పిట్ వైపర్' అస్సాంలోని 'కజిరంగజాతీయ పార్క్'లో కనపడింది.
- మోసపూరిత ఫోన్‌కాల్స్, మొబైల్ సందేశాలను అరికట్టేందుకు 'చక్షు యాప్'ను ట్రాయ్ (టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) ప్రారంభించింది.
- భారత పురుషుల జట్టు ప్రధానకోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్
- దేశంలో షెడ్యూల్డ్ కులాల వారిపై 2022లో జరిగిన మొత్తం దౌర్జన్యం కేసులలో 97.7 శాతం కేసులు 13 రాష్ట్రాలలోనే చోటుచేసుకున్నాయి. వీటిలో యూపీ అగ్రస్థానంలో ఉండగా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్టు ప్రభుత్వ నివేదిక వెల్లడించింది.
- భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇథనాల్ ఉత్పత్తిదారు మరియు వినియోగదారు అని కేంద్ర ఆహార మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.
- వాతావరణ సూచనల ఖచ్చితత్వాన్ని మెరుగు పరచే 'అర్కా', 'అరుణిక' అనే హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- తమిళనాడు సీఎం స్టాలిన్ తన మంత్రి వర్గంలో క్రీడల శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించారు.
- విక్రాంత్ మాస్సే నటించిన 12th ఫెయిల్ సినిమాను సుప్రీంకోర్టులో ప్రదర్శించారు.
- 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్ పదో సంవత్సరంలోకి అడుగుపెట్టింది.'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ప్రతీనెల చివరి ఆదివారం ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' ప్రోగ్రాం ద్వారా ప్రధాని ప్రజలతో ఆ నెలలో జరిగిన అంశాలు, వివిధ రంగాల్లో భారతీయులు సాధించిన విజయాలు సహా అనేక విషయాలను ప్రజలతో పంచుకుంటారు.




దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు మొత్తం 7 దశలలో ఎన్నికలు జరిగాయి. అధికార బీజేపీ కూటమి 292 సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించగా మిగిలిన పార్టీలు 17 సీట్లు సాధించాయి.

